MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
TS-bPASS
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 23-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అధికారులు ఆయా వార్డులు, చైర్మన్ల రిజర్వేషన్లు ఖరారు చేయడంతో ప్రధాన పార్టీలు గెలుపు గుర్రాల కోసం వేటను కొనసాగిస్తున్నాయి. షెడ్యూల్ విడుదల ఏ క్షణం విడుదలైనా ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి అధికారులు సంసిద్ధంగా ఉన్నారు. ఈనేపథ్యంలో ప్రధాన రాజకీయ పక్షాలు మున్సిపల్ చైర్మన్ స్థానాలపై గురి పెట్టి పావులు కదుపుతున్నాయి. ప్రధాన పార్టీల టికెట్లను సొంతం చేసుకోవడానికి ఆశావహులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి మున్సిపాలిటీల్లో ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి.

# గెలుపు గుర్రాల కోసం వేట



- మున్సిపోల్స్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న ప్రధాన పార్టీలు
- టికెట్ల కోసం పోటాపోటీ
- ఆశావహుల ముమ్మర ప్రయత్నాలు
- రిజర్వేషన్ల ఖరారుతో జోరందుకున్న రాజకీయం

మున్సిపల్ ఎన్నికల్లో ఒక్కో కౌన్సిలర్ పదవికి ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. చైర్మన్ పదవిని దక్కించుకోవాలంటే అవసరమైన సంఖ్యా బలం సమకూర్చుకోవాల్సిందే. దీంతో ప్రధాన పార్టీల్లో టికెట్ల కేటాయింపు అంత సులువు కాదనే ప్రచారం సాగుతోంది. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల అనుభావాల నేపథ్యంలో ప్రధాన పార్టీలు మున్సిపల్ పోరుకు సంబంధించిన టికెట్ల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. జిల్లాలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, ఇతర పార్టీల ముఖ్య నేతలు మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పావులు

2లో




# పాదయాత్ర చూసిన గ్రామాలు, మనుషులను మర్చిపోలేదు



- ప్రజల సమస్యలే ప్రభుత్వ విధానాలకు పునాది
- పాదయాత్ర అనుభవాలే బడ్జెట్‌కు దిశానిర్దేశం
- గ్రామాల్లో విన్న కష్టాలకు పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం: భట్టి

2లో

# చదువుల తల్లి ఒడిలో వసంత పంచమి వేడుకలు

- బాసరలో వసంత పంచమికి పటిష్ఠ బందోబస్తు
- బందోబస్తును ఉద్దేశించి పోలీసు అధికారులకు, సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ
- వసంత పంచమి వేడుకలకు సంసిద్ధంగా ఉన్న నిర్మల్ పోలీస్
- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

2లో

# దయాత్రలో చూసిన గ్రామాలు, మనుషులను మర్చిపోలేదు



**ఆసిఫాబాద్ టౌన్ (క్రైమ్ మిర్రర్):** బడ్జెట్ పెట్టే సమయంలో తాను పాదయాత్రలో చూసిన, విన్న ప్రజల కష్టాలు తీరేలా ప్రతి అంశాన్ని చూసి పెడుతున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం సాయంత్రం ఆసిఫాబాద్ జిల్లా మోడీ జూరి గ్రామంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఆనాడు పాదయాత్ర సందర్భంగా మోడీ జురి గ్రామానికి చేరుకున్నాను. ఆరోజు ఉగాది పండుగ మూడు రోజులపాటు ఇక్కడే ఉన్నాను. ఏరువాక సందర్భంగా వెంకట్రావు పొలంలో అరకదున్నాను. ఎద్దులకు బెల్లం కొబ్బరి తినిపించాను. ఆ తర్వాత లక్ష్మణరావు పటేల్ ఇంట్లో అందరం కలిసి గుగ్గిల్లి తిన్నాం ఆ తర్వాత భోజనం చేశామని గుర్తు చేసుకున్నారు. తాను పాదయాత్ర చేసిన గ్రామాలు, మనుషులు, సమస్యలు ఏ ఒక్కటి మర్చిపోలేదని తెలిపారు. అందులో భాగంగానే మహిళలు ప్రయాణానికి ఇబ్బందులు పడొద్దని ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకాన్ని తీసుకువచ్చాం, ప్రతి వారంలో రెండు రోజులు విద్యుత్ అధికారులు పొలం బాట ప్రజా బాట పేరిట విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తున్నారని తెలిపారు. నేను ఆనాడు చూసిన పిల్లలు వారే కదా మన భవిష్యత్తు అనుకున్న అందుకే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండేందుకు ప్రపంచ స్థాయి లో మన పిల్లలు పోటీపడే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. గతంలో మాదిరిగా ఐటీడీఏ లను బలోపేతం చేసేందుకు ఎస్టీ సబ్ ప్లాన్ కింద 17 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. మహిళలు బట్టలు కొనుగోలుకు పడే ఇబ్బందులను గుర్తించి నాణ్యమైన చీరలను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. దొడ్డు బియ్యం పురుగులతో ఉన్నాయని ఆనాడు సమస్య వివరించగా ప్రజా ప్రభుత్వంలో సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నమని తెలిపారు. ఇవన్నీ కూడా ఆనాడు ప్రజలు చెప్పిన సమస్యలకు సమాధానాలు అని గుర్తు చేశారు.

## కేస్లాపూర్ నాగోబా ను దర్శిం చుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ





**క్రైమ్ మిర్రర్):** ఆదిలాబాద్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కేస్లాపూర్ నాగోబ దేవాలయాన్ని తెలంగాణ రా ష్ట్ర అటవీ, పర్యావరణ, దేవా దాయ శాఖ మంత్రి కొండా సురే ఖ గురువారం దర్శించుకున్నా రు. ఈ సందర్భంగా ఆలయం లో నిర్వహించిన ప్రత్యేక పూ జల్లో పాల్గొని నాగోబ స్వామి వారికి మొక్కులు చెల్లించుకు న్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి కి పూజారు లు, మెస్రం వంశీయులు పూర్ణ కుంభంతో సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అ నంతరం గర్భాలయంలో నాగో బ స్వామికి ప్రత్యేక అభిషేకా లు, పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలంతా సుఖసంతో షాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంట లు బాగుండాలని మంత్రి ప్రా ర్థించారు. ఈ సందర్భంగా మం త్రి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతికి, ఆదివాసీల సంప్ర దాయాలకు ప్రతీకగా నిలిచిన కేస్లాపూర్ నాగోబ క్షేత్రం విశిష్ట త అపూర్వమని పేర్కొన్నారు. నాగోబ జాతర సందర్భంగా దే శవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు తరలివచ్చే నేపథ్యం లో, వారికి అవసరమైన మౌలి క వసతులు, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికా రులను ఆదేశించినట్లు తెలిపా రు. ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉంద ని స్పష్టం చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మం త్రిని శాలువాతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ప టేల్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పా యల్ శంకర్, జిల్లా కలెక్టర్ రా జార్షి షా, ఐ టి డి ఏ పి ఓ యు వరాజ్ మర్మట్, అధికారులు, మెస్రం వంశీయులు, భక్తులు పాల్గొన్నారు.

# గెలుపు గుర్రాల కోసం వేట

కదుపుతున్నాయి. జిల్లాలో మున్సిపాలిటీల్లోని ఆయా వార్డుల్లో ప్రజాభిప్రాయం మేరకే ప్రధాన పార్టీలు టికెట్లను కేటాయించే అవకాశం ఉంది. ఈ విషయంలో సంబంధిత వార్డుల్లోని పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు, ముఖ్య కార్యకర్తల సూచనలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే టికెట్లను ఫైనల్ చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఒక్కో వార్డులో నలుగురు నుంచి ఐదుగురు ఆశావహులున్నా వారిలో ప్రజల మద్దతు ఎక్కువగా ఎవరి వైపు ఉందనే విషయాలను ఆయా పార్టీల అధిష్ఠానాలు పరిగణనలోకి తీసుకొని టికెట్లు కేటాయించనున్నాయి. పార్టీనే నమ్ముకొని చాలా కాలంగా పనిచేస్తున్నామని పరిగణనలోకి తీసుకొని టికెట్లు కేటాయించాలని ప్రధాన పార్టీల శ్రేణుల నుంచి నేతలపై ఒత్తిడి వచ్చే అవకాశం ఉంది. గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రధాన పార్టీల నేతలు సీనియారిటీ కోటపై ఆసక్తిగా లేనట్లు ప్రచారం సాగుతోంది. గెలిచే వ్యక్తి పక్క పార్టీకి చెందిన వాడైనా టికెట్ ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు ఆయా పార్టీల కార్యకర్తలు పేర్కొంటున్నారు. గెలుపు గుర్రాలకే టికెట్లు కేటాయించేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి.

# చదువుల తల్లి ఒడిలో వసంత పంచమి వేడుకలు

నిర్మల్ జిల్లా బాసరలో వసంత పంచమి వేడుకలను పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాంతియుతంగా వేడుకలు నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు చేపట్టింది. ఈ సందర్భంగా బాసర ఆలయ ప్రాంగణం వద్ద ఉన్న జీ ఎస్ గార్డెన్ లో పోలీసు అధికారులకు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ వసంత పంచమి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఆలయ పరిసర ప్రాంతాల్లో, భక్తుల రాకపోకలు ఎక్కువగా ఉండే మార్గాల్లో ప్రత్యేకంగా పోలీసు బలగాలను మోహరించనున్నట్లు తెలిపారు. భక్తుల భద్రతే ప్రధాన లక్ష్యంగా బారికేడింగ్, క్యూలైన్లు, పార్కింగ్ ఏర్పాట్లు, లడ్డు కౌంటర్ల వద్ద రద్దీ, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను ముందుగానే సిద్ధం చేసినట్లు ఎస్పీ తెలిపారు. అదేవిధంగా సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా, సాదా దుస్తుల్లో పోలీసులు, కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు గమనించినా వెంటనే సమీప పోలీసు సిబ్బందికి లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని భక్తులను కోరారు.



# గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

- జనవరి 25 వరకు దరఖాస్తుకు గడువు
- ఫిబ్రవరి 22న ప్రవేశపరీక్ష
- తూప్రాన్ పేట ఎంజేపీటీ బాలుర పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ బి.శిరీష



**చౌటుప్పల్.జనవరి 22. క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాలల్లో ఐదు నుండి తొమ్మిది తరగతిలలో ప్రవేశాలకు అర్హత గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని చౌటుప్పల్ మండలం,తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ బి.శిరీష పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం 2026 -27 విద్య సంవత్సరానికి తెలంగాణ ఎస్సీ, ఎస్టీ,బీసీ గురుకులాల్లో ఐదవ తరగతితో పాటు ఆరు నుంచి తొమ్మిదో తరగతిలో ఆంగ్ల మాధ్యమంలో విద్యను అభ్యసించేందుకు ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరుతూ గురువారం ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహనను కల్పించారు.ఈనెల 25 లోగా సంబంధిత ఆన్లైన్, లేదా మీసేవ కేంద్రాలలో హెచ్



టిటిపిఎస్://టీజీసి ఈటి.సిజిజి/జివొవి.ఇన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు.దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు వచ్చేనెల ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు అప్లై చేసుకొనుటకు విద్యార్థి ఫోటోతో పాటు కుల, ఆదాయ,ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్,స్టడీ కండక్ట్ సర్టిఫికెట్లు కావాల్సి ఉంటుందని తెలిపారు.ప్రభుత్వ గురుకులల్లో విద్యార్థులను చదివించి వారిని మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దటంలో తోడ్పాటు అందించాలని తల్లిదండ్రులను కోరారు.

# చేనేత కార్మికుల రుణమాఫీ సమస్యలపై రిలే నిరాహార దీక్ష

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో చేనేత కార్మికుల రుణమాఫీ,సమస్యలపై రిలే నిరాహార దీక్ష గురువారం పద్మశాలి సంఘం మరియుమార్కండేయ సంఘం ఆధ్వర్యంలో22-01-2026 ఉదయం 10 గంటలకు పద్మశాలి మరియు చేనేత కార్మికులు పెద్ద ఎత్తున రిలే నిరాహార దీక్షను చేపట్టారు మా యొక్క డిమాండ్ ఏమనగా

1. చేనేత రుణమాఫీ వెంటనే మాఫీ చేయాలి
2. నేతన్న పొదుపు పథకానికి నిధులు వెంటనే విడుదల చేయాలి
3. నేతన్న భరోసాకి నిధులు వెంటనే విడుదల చేయాలి
4. నేతన్న వర్క్ షెడ్లకు స్థలాలను వెంటనే ఏర్పాటుచేయాలి
5. నేతన్న అభివృద్ధి కొరకు ప్రభుత్వం నూతన పథకాలను ఏర్పాటు చేసి చేనేతకు బాసటగా నిలవాలి
6. నేతన్నలకు హెల్త్ కార్డు వెంటనే ఏర్పాటు చేయాలి
7. చేనేత కార్మికులకు జిఎస్టి తొలగించాలి, అని డిమాండ్ చేస్తూ

రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బదుగు సత్యనారాయణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి వెంకటేశ్వర్లు పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు సాయినియాదగిరి , చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు జిల్లా



నరేందర్, నామాల జగన్మోహన్, ఎలగందుల లెనిన్,పెండెం విగ్నేష్,వంగరి రమేష్, మిరియాల వెంకటేశం, రాపోలు శ్రీనివాస్, గంజి బాల నరసింహ, ఎక్కలదేవి శ్రీనివాస్ , జెల్లనరహరి,రచ్చ సంతోష్,గర్దాసు మనోహర్,హైట్ పాముల మీనయ్య, గుంటి రవీందర్, పారుపల్లి నరసింహ, బోడో కుమార్, మహేశ్వరం చంద్రమౌళి,చిందం యాదగిరి,పసునూరి ప్రభాకర్,బోడ ఈశ్వర్, కర్నాటి వెంకటేశం, చిందంసత్యనారాయణ,సుంకి విక్రమ్,గుంటి రమేష్,కూరపాటి నవీన్,చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే సురక్ష జీవితం: సీఐ జీ.మన్మధ కుమార్

**చౌటుప్పల్.జనవరి 22. క్రైమ్ మిర్రర్:** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అరైవ్-అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చౌటుప్పల్ సీఐ జీ.మన్మధ కుమార్ తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అరైవ్.. అలైవ్ - 2026 కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చిన్న కొండూరు రోడ్డు ఎక్స్ రోడ్ వద్ద రోడ్డు భద్రత,హెల్మెట్, డ్రంక్ అండ్ డ్రైవ్ లపై సీఐ జి.మన్మధ కుమార్ వాహనదారులకు పోలీస్ సిబ్బందితో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు.రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల వాహనదారులు తమ



అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్న దృష్ట్యా ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను విధిగా పాటించాలని వారికి సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు తప్పక సీటు బెల్టు ధరించాలన్నారు. అతివేగంగా, మద్యం సేవించి,వాహనం నడిపేటప్పుడు మొబైల్ లో మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని వాహనదారులకు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం, అతివేగం,అజాగ్రత్త, వాహన నిర్వహణ లోపం కారణంగానే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ అజయ్ భార్గవ్, పోలీస్ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.



# ట్రెజరీ కార్యాలయంలో డి.డి.ఓ లకు శిక్షణ

**చౌటుప్పల్.జనవరి 22. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ డివిజనల్ సబ్ ట్రెజరీ కార్యాలయ కాపీ పరిధిలోని డి.డి.ఓ.లకు గురువారం చౌటుప్పల్ ట్రెజరీ కార్యాలయంలో ఈ వోచర్స్, ఈ సిగ్నేచర్ బిల్లుల రూపకల్పన గురించి శిక్షణ అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కోశాధికారి కృష్ణమోహన్ మరియన్, ఉప కోశాధికారి బి శ్రీనివాస్ లు పాల్గొని ఐ.ఎఫ్.ఐ.ఎం.ఎస్. పోర్టల్ లో వాటిని ఎలా సబ్మిట్ చేయాలో వివరించారు. ఈ సందర్భంగా సహాయ కోశాధికారి కృష్ణమోహన్ మరియన్, ఉప కోశాధికారి, బి.శ్రీనివాస్ లు మాట్లాడుతూ.. కాగిత రహిత ఆన్లైన్ చెల్లింపుకు ప్రతి ఒక్కరు సహకరించగలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్, అకౌంటెంట్ మల్లికార్జున్, ధనలక్ష్మి,అక్షయ్, డీ.డీ.వో.లు, జూనియర్ అసిస్టెంట్ శిరీషా తదితరులు పాల్గొన్నారు.

# భట్టి మాటలు-వట్టి మాటలు.

- మధ్యానికిచ్చిన ప్రధాన్యత విద్య, వైద్యానికి ఇవ్వడం లేదు.
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో పలు ప్రారంభోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాటలు కేవలం అంకెలకు మాత్రమే సరిపోతాయని అభివృద్ధి శూన్యం అని మద్యానికి ఇచ్చిన ప్రాధాన్యత విద్యా వైద్యానికి ఇవ్వడం లేదని అందుకే రెండు నెలల ముందే మద్యానికి టెండర్లు పిలిచారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం లక్ష కోట్ల బడ్జెట్ కేటాయించిందని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని అలాంటప్పుడు గత రబీ సీజన్ లో రైతుల నుండి సేకరించిన సన్న రకం ధాన్యానికి ఇంతవరకు బోనస్ ఎందుకు ఇవ్వలేదని రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇంతవరకు ఎందుకు చేయలేదని కానీ చేసినట్లు ప్రకటించుకోవడం సిగ్గుచేటని అన్నారు. కనీసం రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయలేని దుస్థితిలో తెలంగాణా ప్రభుత్వం ఉందన్నారు.విద్యా వైద్యానికి పెద్ద పీట వేస్తున్నామని చెప్పిన భట్టి గత నాలుగు సంవత్సరాలనుండి విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు ఎందుకు చెల్లించడం లేదని అన్నారు. తెలంగాణాలోని గురుకుల పాఠశాలలు 60% అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారని అద్దె చెల్లించలేని పరిస్థితిలో గత ఆరు నెలల క్రితం అద్దె భవనాల యాజమాన్యం పాఠశాలలకు తాళాలు వేసిన విషయం తెలంగాణా ప్రజలు మరచి పోలేదని అన్నారు.ఆరోగ్యశ్రీ పథకం కింద హాస్పిటల్లకు చెల్లించాల్సిన వెయ్యి కోట్ల బకాయిలు చెల్లించక పోవడం వల్ల ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యం వైద్య సేవలు నిలిపివేస్తే ప్రజలు ఇబ్బంది పడిన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు.మున్సిపాలిటీ ఎన్నికల ముందు ఇలాంటి ప్రచారం మామూలేనని ఎద్దేవా చేశారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి.

కబడ్డీ పోటీల ప్రారంభోత్సవంలో ఎంపీడీవో ప్రమోద్ కుమార్.



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 22(క్రైమ్ మిర్రర్):** క్రీడలతో యువకులలో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని సంస్థాన్ నారాయణపురం ఎంపీడీవో ప్రమోద్ కుమార్ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలను స్థానిక మండల వైద్యాధికారి డాక్టర్ రవీణ, స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ... 50 సంవత్సరాలుగా ఒక యువజన సంఘాన్ని స్థాపించి గ్రామంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం నేటి యువతకు ఆదర్శనియమని అన్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేయడంలో నీటి యువత ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సమాఖ్య వ్యవస్థాపకులు మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి,రుద్ర రాములు,పబ్బు మాదవులు,వీరమళ్ళ బాలరాజు,వీరమళ్ళ గోపాల్ బచ్చనగోని గాలయ్య,ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి,దుబ్బాక భాస్కర్, కలకొండ సంజీవ,చిలివేరు సంజీవ,పందుల యాదగిరి,సింగపంగ రమేష్,పందుల వెంకటేష్,గడ్డం యాదగిరి, నోముల యాదయ్య, వలిగొండ మాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు సమస్యలు పరిష్కరిస్తాం - ఏఇ బాలు నాయక్

**క్రైమ్ మిర్రర్, ప్రతినిధి త్రిపురారం:** తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు సేవలు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నాయి. నిరంతరం విద్యుత్తు సరఫరాలో అంతరాయము కలుగకుండా వారు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే నల్లగొండ జిల్లా త్రిపురారం మండలం రాజేంద్రనగర్ గ్రామపరిధిలో గల బుడ్డితండాలో విద్యుత్తు సమస్యలు తమ దృష్టికి రాగానే త్రిపురారం మండలం విద్యుత్తు సహాయక ఇంజనీరు బాలు నాయక్ వెంటనే స్పందించారు. రాజేంద్ర నగర్ (బుడ్డి తండ) గ్రామపంచాయితీ పరిధిలో విద్యుత్ స్థంబాల కొరత, విద్యుత్ తీగల సమస్యలు ఉన్నాయని దానివలన ప్రజలకు ఇబ్బందులకు గురవుతున్నారని నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ రమేష్, ఈ సమస్యలను విద్యుత్తు అధికారి బాలు నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. దాంతో ఆయన వెంటనే స్పందించి బుడ్డితండ గ్రామాన్ని సందర్శించి విద్యుత్తు స్థంబాల బదలాయింపు చేసి, విద్యుత్ తీగల మరమ్మతులు వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ తో బాటుగా గ్రామ నాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది, విద్యుత్ శాఖ సిబ్బంది, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు...



# పోచంపల్లి మున్సిపల్ ఎన్నికల బరిలో సిపిఎం

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్



**భూదాన్ పోచంపల్లి, జనవరి 22(క్రైమ్ మిర్రర్):** పోచంపల్లి మున్సిపల్ ఎన్నికల బరిలో సిపిఎం పార్టీ అభ్యర్థులు ఉంటున్నారని నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం అభ్యర్థులనే గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. గురువారం పోచంపల్లి సిపిఎం కార్యాలయంలో సిపిఎం మున్సిపల్ పట్టణ జనరల్ బాడీ సమావేశం పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ పోచంపల్లి మున్సిపల్ పట్టణంలో బలంగా ఉన్న నాలుగు స్థానాలలో కౌన్సిలర్ గా సిపిఎం పార్టీ తరఫున పోటీ చేయనున్నట్లు వారు తెలిపారు. మున్సిపల్ పట్టణం ఏర్పడిన నాటినుండి పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో స్వార్థ రాజకీయ ప్రయోజనాలకోసం కోసం ప్రజల సమస్యల మీద ఎలాంటి అవగాహన లేనివారు డబ్బు దస్కంతో ప్రజలను మోసం చేయడానికి వస్తున్న వారికి తగిన గుణపాఠము చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ పట్టణంలో నిషేధిత జాబిత (పిఓబి) ద్వారా తొలగించిన ఇండ్లను వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేసినారు. ఇది పాలకుల నిర్లక్ష్యానికే నిదర్శనమని గత 40నుండి 50 సంవత్సరాల క్రితం నిర్మించుకున్న ఇండ్లను ఈ జాబితాలో చేర్చడం ఏమిటని ఇది పాలకుల అవివేక మని అన్నారు. ఇప్పటికైనా తొలగించిన ఇండ్లను క్రమబద్ధీకరించాలని కోరారు. పోచంపల్లి మున్సిపల్ పట్టణంగా ఏర్పడ్డ తర్వాత గత పాలకులు పట్టణంలోని అన్ని వార్డులలో రోడ్లు, తాగునీటి సరఫరా, పారిశుద్ధం వంటి ప్రాథమిక సమస్యలను కూడా సరిగా పరిష్కారం చేయలేకపోయారని విమర్శించారు. పట్టణంలో నివసిస్తున్న అనేకమంది పేదలకు నేటికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రధానంగా పట్టణంలో ఉన్న చేనేత కార్మికులు, వివిధ సంఘటిత, అసంఘటిత కార్మికులు కూడా తమ నివాస ప్రాంతాల్లో ఉన్న మౌలిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారం కోసం రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపిస్తే ముందుండి పోరాడి పరిష్కరిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మండల పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు గూడూరు రాంరెడ్డి, బుగ్గ లక్ష్మయ్య, భేతి కమలమ్మ, పొన్నమోని కృష్ణ, సభ్యులు వెంకటరెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మూల రాజిరెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం

మంత్రి వివేక్‌పై అనుచిత వ్యాఖ్యలు సహించం: చెన్నూర్ కాంగ్రెస్



**చెన్నూర్ జనవరి 22 (క్రైమ్ మిర్రర్):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా చెప్పుకుంటున్న మూలా రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా చెన్నూర్ ఎమ్మెల్యే, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిపై చేసిన వ్యాఖ్యలను చెన్నూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా ఖండించారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. అసలు మూల రాజిరెడ్డికి కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వమే ఉందా? ఉంటే పార్టీకి ఎలా రాజీనామా చేశారని ప్రకటించగలిగారో ప్రజలకు స్పష్టం చేయాలని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారని అప్పట్లో బాల్క సుమన్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన మూల రాజిరెడ్డి, నేడు అదే బాల్క సుమన్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం విడ్డూరమని వ్యాఖ్యానించారు. గత బీఆర్ఎస్ పాలనలో ఇసుక, బియ్యం దందాలు, భూకబ్జాలు, బెదిరింపుల వంటి అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొన్న మూల రాజిరెడ్డి ఇప్పుడు నీతులు మాట్లాడడం హాస్యాస్పదమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అబ్జర్వర్ జంగా రాఘవరెడ్డి సమక్షంలో మంత్రి వివేక్ వెంకటస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అనంతరం పార్టీకి దూరంగా ఉంటూ, ఇప్పుడు చెన్నూరు మున్సిపల్ ఎన్నికల్లో ఎనిమిది కౌన్సిలర్ టికెట్లు అడగడం ఆశ్చర్యకరమని మండిపడ్డారు. చెన్నూర్ నియోజకవర్గం లో మంత్రి వివేక్ వెంకటస్వామి చేపడుతున్న అభివృద్ధిని ఓర్వలేకే కావాలని కక్షతో మూల రాజిరెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఇకపై మంత్రి వివేక్ వెంకటస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో చెన్నూర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్న సూర్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ ప్రసాద్ తివారి, కాంగ్రెస్ సీనియర్ నేతలు హేమంత్ రెడ్డి, సుశీల్ కుమార్, చెన్నా వెంకటేష్, చింతల శ్రీనివాస్, చెన్నూరి రాజేష్, పెండ్యాల శ్రీకాంత్, పాతాళ నాగరాజు, అంకా గౌడ్, చెన్నూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బోయ సదానందంను సన్మానించిన బోయ లింగస్వామి మాదిగ

**చౌటుప్పల్.జనవరి 22. క్రైమ్ మిర్రర్:** ఇటీవల పంతంగి గ్రామ ఉప సర్పంచ్ గా ఎన్నికై నెల రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉప సర్పంచ్ బోయ సదానందంని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి ఆధ్వర్యంలో గురువారం మార్కెట్ కమిటీ యార్డులో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బోయ లింగస్వామి మాదిగ మాట్లాడుతూ.. నూతనంగా ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన దళిత బిడ్డలు భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఉండేలా పాలన కొనసాగించాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్, మండల ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ తాళసింగారం గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కిరణ్, వికలాంగుల సంఘం జిల్లా నాయకులు, గడ్డం ప్రభాకర్,దళిత సంఘం సీనియర్ నాయకులు బోయ కుమార్ లు పాల్గొన్నారు.



# ఆర్గానిక్ మాయ: ఆరోగ్య సంరక్షణ ముసుగులో మార్కెట్ మాయాజాలం !

**నగరవాసి ఆరోగ్య భయమే వ్యాపార పెట్టుబడి.. సామాన్యుడి జేబుకు చిల్లు పెడుతున్న 'సేంద్రియ' దందా !**

**హైదరాబాద్, జనవరి 22(క్రైమ్ మిర్రర్):** ఆధునిక నగర జీవనంలో 'ఆర్గానిక్' అన్నది ఒక అవసరంగా కాక, భయం నుంచి పుట్టిన ఖరీదైన ఆశగా మారింది. కలుషిత ఆహారం, మారుతున్న జీవనశైలి, పెరుగుతున్న వ్యాధుల భయంతో సగటు వినియోగదారుడు సేంద్రియ మార్గంలో భరోసాను వెతుక్కుంటున్నాడు. అయితే పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఆర్గానిక్ స్టోర్లు నిజంగా ఆరోగ్యాన్ని పంచుతున్నాయా? లేక మార్కెట్‌ను పెంచుతున్నాయా? ఇది నేటి మిలియన్ డాలర్ల ప్రశ్న.

### వెలుగుల వెనుక చీకటి



భారతదేశంలో సేంద్రియ మార్కెట్ విలువ ఏటా వేల కోట్లకు విస్తరిస్తోంది. కానీ మార్కెట్ వేగానికి క్షేత్రస్థాయి ఉత్పత్తికి పొంతన ఉండటం లేదు. దేశవ్యాప్తంగా సేంద్రియ సాగు కింద ఉన్న భూమి 3 శాతం కూడా లేదు. ఉత్పత్తి ఇంత పరిమితంగా ఉన్నప్పుడు, నగరాల నిండా కనిపిస్తున్న భారీ 'ఆర్గానిక్' ప్రవాహం ఎక్కడి నుంచి వస్తోంది? భూమి విస్తీర్ణం పెరగకుండానే, ప్యాకెట్లపై 'ఆర్గానిక్' ముద్రలు ఎలా పెరుగుతున్నాయి? ఇది ప్రకృతి ప్రసాదమా? లేక బ్రాండింగ్ మాయాజాలమా?

### మార్కెట్ మాయలో వినియోగదారుడు

ఈ విరుద్ధ పరిస్థితి అనేక అనుమానాలకు తావిస్తోంది: కల్తీ ముప్పు: సేంద్రియ ముసుగులో సాధారణ రసాయన పంటలే మార్కెట్లోకి వస్తున్నాయా? 'ఆర్గానిక్' అన్న పదమే భరోసాగా మారి, వాస్తవ తనిఖీకి అవకాశం లేకుండా పోతోంది. ధరల భారం: సాధారణ ఉత్పత్తుల కంటే 50 నుండి 200 శాతం అధిక ధరలు వసూలు చేస్తున్నారు. ఈ అదనపు ఖర్చు నాణ్యత కోసమా లేక కేవలం 'నమ్మకం' మీద పెట్టిన ధరనా? సర్టిఫికేషన్ లోపాలు :పి జి ఎస్, ఎన్ పి ఓ పి వంటి ధ్రువీకరణ వ్యవస్థల్లోని లొసుగులను వాడుకుని, కాగితాలపైనే ఉత్పత్తులను 'ఆర్గానిక్'గా మారుస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

### ఆకర్షణీయమైన ప్యాకేజింగ్ మోసానికి ముసుగు

పచ్చని లోగోలు, సహజ సిద్ధమైన చిత్రాలు సేంద్రియానికి నిజమైన సాక్ష్యాలు కావు. "ఎక్కువ ధర ఉంటేనే అసలైన ఆర్గానిక్" అనే అపోహను మార్కెటింగ్ శక్తులు ప్రజల్లో నాటాయి. కానీ ధరకూ నాణ్యతకూ సంబంధం లేదు. పారదర్శకమైన పరీక్షా వ్యవస్థలు అందుబాటులో లేకపోవడంతో, వినియోగదారుడు ఏది నిజమో తెలియక అధిక ధర చెల్లించి మోసపోతున్నాడు.



### నలిగిపోతున్న రైతు లాభపడుతున్న దళారి

ఈ 'సేంద్రియ విప్లవం'లో అసలు లాభపడాల్సిన రైతు అట్టడుగునే ఉన్నాడు. ప్రకృతి పద్ధతుల్లో శ్రమించి పండించిన రైతుకు సరైన ధర దక్కడం లేదు. కార్పొరేట్ సంస్థలు తక్కువ ధరకు సేకరించి, బ్రాండింగ్ పేరుతో ధరను రెట్టింపు చేస్తున్నాయి. వినియోగదారుడు చెల్లించే అదనపు సొమ్ము రైతుకు కాక మధ్యవర్తుల జేబుల్లోకి చేరుతోంది..

### ప్రభుత్వాల బాధ్యత: ప్రేక్షక పాత్ర వీడాలి

ప్రజారోగ్యం అనేది మార్కెట్‌కు అప్పగించాల్సిన విషయం కాదు, అది పాలన యొక్క ప్రాథమిక బాధ్యత. కఠిన తనిఖీలు భారత ఆహార భద్రత మరియు ప్రమాణాల సంస్థ కేవలం రసాయన అవశేషాల పరీక్షలకే పరిమితం కాకుండా, ఆర్గానిక్ స్టోర్ల సరఫరా గొలుసును పారదర్శకంగా పరిశీలించాలి. నకిలీ క్లెయిమ్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రత్యేక మార్కెట్లు : ప్రభుత్వం నేరుగా 'ఆర్గానిక్ రైతు బజార్లు' ఏర్పాటు చేయాలి. ఇది రైతుకు న్యాయమైన ధరను, వినియోగదారుడికి నమ్మకాన్ని ఇస్తుంది. ప్రోత్సాహకాలు : రసాయన వ్యవసాయానికి ఇచ్చే సబ్సిడీలను సేంద్రియ సాగుకు కూడా వర్తింపజేయాలి. అప్పుడే ఉత్పత్తి వ్యయం తగ్గి, సామాన్యుడికి సేంద్రియ ఆహారం అందుబాటులోకి వస్తుంది.

### వినియోగదారుడే మారాలి

మార్పు కింది స్థాయి నుంచే మొదలవ్వాలి. లేబుళ్లను కళ్లు మూసుకుని నమ్మకుండా, ఉత్పత్తి మూలాలను ప్రశ్నించే ధైర్యం వినియోగదారుడికి రావాలి. స్థానిక రైతులతో నేరుగా సంబంధాలు పెంచుకోవాలి. 'పొలం నుంచి పళ్లెంలోకి' అనే సంస్కృతి బలపడాలి..ఆర్గానిక్ ఆహారం ఒక బ్రాండెడ్ వ్యాపారంగా కాకుండా, సామాజిక బాధ్యతగా మారాలి. ఇప్పుడే అడ్డుకట్ట వేయకపోతే, 'ఆర్గానిక్' కూడా నమ్మకం కోల్పోయిన మరో మార్కెటింగ్ జిమ్మిక్కుగా మిగిలిపోతుంది. నిజమైన సేంద్రియ దారిలోనే రైతుకు గౌరవం, భూమికి రక్షణ, సామాన్యుడికి ఆరోగ్యం లభిస్తాయి. జి. అజయ్ కుమార్ వ్యవసాయ నిపుణులు



## 1104 యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**మునుగోడు జనవరి 22 :** మునుగోడులో విద్యుత్ 1104 యూనియన్ ఉద్యోగుల సంఘం డైరీ క్యాలెండర్ ను ఏడీఈ అశోక్ కుమార్, ఏఈ నరేందర్ రెడ్డి,పబ్లిక్ సెక్రెటరీ అద్దంకి వెంకన్న తో కలిసి డైరీ క్యాలెండర్ ఆవిష్కరించారు. డివిజన్ జాయింట్ సెక్రెటరీ లింగస్వామి,షరీఫ్, అశోక్,రమేష్,, సజ్జు పాషా, లింగస్వామి, సైదమ్మ, మురళీమోహన్, చంద్రమౌళి ,కృష్ణ, పరమేశం,శ్రీను,వెంకటేశ్వర్లు ఆవుల లక్ష్మమ్మ యాదమ్మ సంతోష్ గోపికృష్ణ,ఆవుల ప్రశాంత్ ,

# దాతృత్వం చాటుకున్న సిలువేరు మంగయ్య

**తన డ్రైవర్ కుటుంబానికి 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత**



**చౌటుప్పల్.జనవరి 22. క్రైమ్ మిర్రర్:** యాదాద్రి జిల్లా, చౌటుప్పల్ మండల కేంద్రంలోని మణికంఠ మిల్క్ సెంటర్ యజమాని సిలువేరు మంగయ్య తన వద్ద పని చేసిన డ్రైవర్ కొరిమి సురేష్ ఈనెల 14న అకాలమరణం చెందాడు. డ్రైవర్ కొరిమి సురేష్ దశదినకర్మలకు మానవత దృక్పథంతో స్పందించి సిలివేరు మంగయ్య తన వంతుగా సాయంగా 50వేల రూపాయలను మృతుడి కుటుంబ సభ్యులకు గురువారం అందజేసి తన దాతృత్వాన్ని చాటుతున్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన మనందరి బాధ్యత

**సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్**

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** బాల్య వివాహాలను నిర్మూలించడంలో, ప్రతివ్యక్తి సామాజిక బాధ్యతగా గుర్తించాలని మర్రిగూడ సర్పంచ్ వీరమళ్ళ శిరీష లోకేష్ గౌడ్ అన్నారు. గురువారం ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ ఆధ్వర్యంలో, లైన్ డిపార్ట్మెంట్స్ సహకారంతో బాల్య వివాహ విముక్తి ప్రచార రథాన్ని, మర్రిగూడ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని, మర్రిగూడ సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఇప్పటికీ సమాజంలో అక్కడక్కడ బాల్యవివాహాలు జరుగుతున్నాయని, వీటిని నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడుపై ఉందని అన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలంటే ముందు వారి తల్లిదండ్రులకు, సమాజంపై అవగాహన కలిగించి బాల్య వివాహాలు చేయడం వలన, కలిగే అనర్థాలను వివరించినప్పుడే వాటిని అరికట్టవచ్చని తెలిపారు. సమాజంలో బాల్య వివాహాలను అరికట్టేందుకు, ఈ సంస్థ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ యూసుఫ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద తదితరులు పాల్గొన్నారు.




# మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశాలు పాటించాలని

**మద్యం షాపులు బంద్ చేపిస్తున్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 22(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మద్యం దుకాణాలు తెరచి ఉండడంతో ఆగ్రహించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. ఈ సందర్భంగా మాట్లాడుతూ మద్యం నియంత్రణపై మద్యం షాపుల సమయపాలన పై వెనక్కి తగ్గేది లేదని తమ వద్దకు వచ్చిన మద్యం వ్యాపారులకు తేల్చి చెప్పిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సూచనల ప్రకారం మధ్యాహ్నం 1గంటల నుండి మాత్రమే వైన్ షాపులు తెరవాలని, సాయంత్రం 6 గంటల తరవాతే పర్మిట్ రూములను ప్రారంభించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, కొండ్రెడ్డి నరసింహా, చిలువేరు శంకర్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, చిలుకూరి శీను, గునిగంటి రాజు గౌడ్, కొండ నవీన్ గౌడ్, ఈసం శివకుమార్, సాదిక్ ఖురేషి, సింగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు





# ఈ లైన్ మెన్ మాకొద్దు...

- రోడ్డు పై బైటయించి నిరసన వ్యక్తం చేసిన మైతాభ్ ఖాన్ గూడ గ్రామస్తులు..
- లైన్ మెన్ శంకర్ సమస్య పరిష్కారమయ్యేలా చూస్తా లైన్ ఇన్స్పెక్టర్ యాదగిరి..

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** విద్యుత్ లైన్ మెన్ శంకర్ సక్రమంగా విధులు నిర్వహించడం లేదంటూ వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం మైతాభ్ ఖాన్ గూడ గ్రామస్తులు రంగారెడ్డి, రాములు,ప్రసాద్,ఏక్బాల్ మొదలైన వారు గురువారం ప్రధాన రోడ్డు పై బైటయించి నిరసన వ్యక్తం చేశారు.గ్రామంలో ఏ చిన్న సమస్య వచ్చిన మరమ్మతులు చేసేందుకు లైన్ మెన్ శంకర్ అందుబాటులో ఉండగపోగా ఫోన్ చేసిన స్పందించడం లేదన్నారు.ఎన్ని సారు మా సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన లైన్ మెన్ ను తొలగించడం లేదని చెప్పారు.దింతో మా గ్రామంలో రోజు రోజుకు కరెంట్ కష్టాలు పెరిగిపోతునాయే తప్పు పరిష్కారం అవ్వడం లేదని వారు వాపోయారు.గ్రామంలో నూతన కరెంట్ మీటర్ బిగుంచాలంటే డబ్బులు తీసుకోనిదే లైన్ మెన్ పనిచేయడం లేదని ఆరోపణలు చేశారు.ఈ లైన్ మెన్ ను తొలగించకుంటే ఉంటే విద్యుత్ ప్రధాన కార్యాలయం ముందు పెద్ద ఎత్తున గ్రామస్తులం వెళ్లి దర్న చేస్తామని హెచ్చరించారు.ఇప్పటికైనా గ్రామానికి సమస్యగా మారినటువంటి విద్యుత్ లైన్ మెన్ శంకర్ ను తొలగించలని డిమాండ్ చేశారు.నిరసన కార్యక్రమం జరుగుతున్న చోటుకు విద్యుత్ లైన్ ఇన్స్ స్పెక్టర్ యాదగిరి చేరుకొని గ్రామస్తుల సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి లైన్ మెన్ శంకర్ ను మరో చోటుకు బదిలీ చేసేలా చూస్తానని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు నిరసన విరమించారు.ఈ నిరసన కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటు చేయాలి

**మంచిర్యాల్ జనవరి 22 (క్రైమ్ మిర్రర్):** స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ కాంశ్య విగ్రహాన్ని మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ ఉద్యమాలకు జీవితాంతం సేవలందించిన మూడు తరాల ఉద్యమ పితామహుడైన బాపూజీ విగ్రహానికి అనుమతులు ఇవ్వకపోవడాన్ని పద్మశాలి సంఘం తీవ్రంగా ఖండించింది. వెంటనే విగ్రహ స్థాపనకు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో శాంతియుత ఆందోళనలు చేపడతామని సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య తెలిపారు.



# సేవాభావమే ఆయుధంగా.. గెలుపే లక్ష్యంగా 19వ డివిజన్ రేసులో వేన్నం రజితా రెడ్డి

- కాంగ్రెస్ టికెట్ కోసం పోటీలోకి దిగిన నగర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు

**కరీంనగర్, జనవరి 22(క్రైమ్ మిర్రర్):** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్ (రేకుర్తి) కార్పొరేటర్ స్థానం జనరల్ మహిళా కేటగిరీగా ఖరారవడంతో కాంగ్రెస్ పార్టీలో టికెట్ రేసు ఆసక్తికరంగా మారింది. ఈ స్థానానికి కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం నగర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వేన్నం రజితా రెడ్డి బరిలో నిలవడంతో రాజకీయ వర్గాల్లో చర్చ జోరుగా సాగుతోంది.కాంగ్రెస్ పార్టీలో చేరిన అనతి కాలంలోనే జిల్లా మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించిన వేన్నం రజితా రెడ్డి, పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ జిల్లా స్థాయి నాయకుల ప్రశంసలు అందుకున్నారు. ఆమె సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించింది.

### మహిళా కాంగ్రెస్‌కు పటిష్ట బలం

సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కొనసాగుతూ అనేక మంది మహిళా కార్యకర్తలను తీర్చిదిద్దిన రజితా రెడ్డి, పట్టణం నుంచి గ్రామ స్థాయి వరకు పార్టీ బలోపేతానికి కృషి చేశారు. మహిళల హక్కులు, సంక్షేమ అంశాలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రత్యేక గుర్తింపు సాధించారు.



### రేకుర్తిలో పెరుగుతున్న మద్దతు

రేకుర్తి డివిజన్‌లో ప్రజల సమస్యలపై స్పందిస్తూ ముందుండే నాయకురాలిగా రజితా రెడ్డికి మంచి పేరు వచ్చింది. ముఖ్యంగా మహిళలు, యువత నుంచి ఆమెకు బలమైన మద్దతు లభిస్తోంది. డివిజన్ అభివృద్ధికి ఆమెలాంటి నాయకత్వం అవసరమని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి కార్పొరేటర్ టికెట్ వేన్నం రజితా రెడ్డికే కేటాయిస్తే భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని పార్టీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ప్రాంత ప్రజలు కూడా రజితా రెడ్డి గెలుపు ఖాయమని స్పష్టంగా చెబుతున్నారు.

# షాబాద్‌లో భూసేకరణపై భగ్గుమన్న బీఆర్ఎస్ రైతులకు అండగా పోరాటం: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**క్రైమ్ మిర్రర్ షాబాద్:** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని తిమ్మారెడ్డిగూడ, రేగడి దోస్వాడ, మక్తగూడ గ్రామాల పరిధిలో ఉన్న సుమారు 400 ఎకరాల ప్రభుత్వ భూమిని ల్యాండ్ ఫుల్లింగ్ పేరుతో ప్రభుత్వం బలవంతంగా సేకరించడాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ అంశంపై బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బాధిత రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రేవంత్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ రైతుల దగ్గర నుంచి బతుకు తెరువుకు ఆధారమైన భూములను బలవంతంగా లాక్కుంటోందని తీవ్ర విమర్శలు చేశారు. గతంలో లగచర్లలో రైతుల భూములను ఎలా బలవంతంగా తీసుకున్నారో, ఇప్పుడు అదే తరహాలో షాబాద్‌లో కూడా రైతులకు మత్తుమందు జల్లి భూములు గుంజుకునే ప్రయత్నం జరుగుతుందన్నారు. రైతుల దగ్గర 800 నుంచి 500 గజాల భూమిని ఇవ్వడం కానీ 1 నుంచి 2 లక్షల రూపాయలు ఇవ్వడం కానీ పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం, చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు.2023 ఫెయిర్ కాంపెన్సేషన్ చట్టం ప్రకారం రైతులకు మార్కెట్ విలువకు మూడింతలు పరిహారం చెల్లించాల్సి ఉంటుందని, కానీ ప్రభుత్వం ఆ చట్టాన్ని పాటించకుండా రైతులను మోసం చేస్తోందన్నారు. గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించకుండా, గ్రామ ప్రజల అభిప్రాయం తీసుకోకుండా భూసేకరణ చేపట్టడం అన్యాయమని, ఇది



ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. భూసేకరణను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ లేకపోతే విరోచిత పోరాటం చేస్తాం, అడ్డుకుంటాం, న్యాయపోరాటానికి దిగుతాం, అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళ్తామని హెచ్చరించారు. ఈ భూసేకరణను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, పూర్తిగా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ ఆర్య, షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్లోళ్ల అవినాష్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ దేశమొల్ల ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిమ్మయ్య, తాళ్లపల్లి మాజీ ఎంపీటీసీ మద్దూరి పాండు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుత్తి రామస్వామి, తిమ్మారెడ్డి గూడ సర్పంచ్ చెన్నయ్య, రేగడి దోస్వాడ సర్పంచ్ పావని రమణారెడ్డి, మక్తగూడ సర్పంచ్ మానస నారాయణరెడ్డి, రేగడి దోస్వాడ మాజీ సర్పంచ్ రాములు, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, నాగేందర్ రెడ్డి, ఇతర పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు మూడు గ్రామాల ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి కి శుభాకాంక్షలు తెలిపిన

- మండల వైద్యాధికారి డాక్టర్ రవీనా మేడం

**సంస్థాన్ నారాయణపురం,జనవరి 22(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామికి మండల వైద్యాధికారి డాక్టర్ రవీనా మేడం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ సూర పెల్లి వెంకటేష్, బల్గూరి శివ, చిలువేరు రమాదేవి శంకర్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# బాధితుడి వద్దకే వెళ్లి ఫిర్యాదు

**పోలీసులు సిటిజన్/విక్టిమ్ సెంట్రిక్ పోలీసింగ్ కు నిదర్శనం**



**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):-** బాధితులు వివిధ కారణాల వల్ల పోలీస్ స్టేషన్‌కు వచ్చి, స్వయంగా ఫిర్యాదు ఇవ్వలేని ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, తెలంగాణ పోలీస్ శాఖ పౌర కేంద్రిత/బాధిత కేంద్రిత పోలీసింగ్ విధానంలో భాగంగా, ప్రజల వద్దకే వెళ్లి న్యాయం అందించే వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తుంది. ఈ క్రమంలో నల్లగొండ జిల్లా కనగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని, మదనపురం గ్రామానికి చెందిన బొల్లిగొర్ల గురువయ్య అనే వ్యక్తి, ఇటీవల ఒక వ్యక్తి దాడిలో గాయపడి, నల్లగొండలోని సంరక్ష ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం పోలీసు అధికారుల దృష్టికి వచ్చింది. ఇట్టి విషయంపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్పందించి, వెంటనే కనగల్ ఎస్ఐతో మాట్లాడగా, ఆయన ఆదేశాల మేరకు కనగల్ పోలీసు అధికారులు తక్షణమే స్పందించి బాధితుడి వద్దకు చేరుకున్నారు. గాయాల కారణంగా బాధితుడు పోలీస్ స్టేషన్‌కు వచ్చి, ఫిర్యాదు ఇవ్వలేని పరిస్థితి ఉండటంతో, పోలీసు అధికారులు ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని కలుసుకొని, అతనికి జరిగిన అన్యాయాన్ని వివరంగా అడిగి తెలుసుకున్నారు. బాధితుడి వాంగ్మూలాన్ని అక్కడికక్కడే నమోదు చేసి, స్పాట్‌లోనే ఎఫ్ఐఆర్ నమోదు చేసారు. అనంతరం కేసుపై దర్యాప్తు ప్రారంభించి, నిందితుడిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకునేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ మాట్లాడుతూ, ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో న్యాయం కోసం తప్పనిసరిగా, పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేదని, అవసరమైతే పోలీసులే బాధితుల వద్దకు వెళ్లి ఫిర్యాదు స్వీకరిస్తారని తెలిపారు. ముఖ్యంగా గాయపడిన వారు, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారు, వృద్ధులు, మహిళలు, అసహాయ వర్గాలకు, బాధిత కేంద్రిత పోలీసింగ్ ద్వారా తక్షణ న్యాయం అందించడమే, తెలంగాణ పోలీస్ శాఖ లక్ష్యమని స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ప్రజల భద్రత, రక్షణ, న్యాయం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ఎవరైనా అన్యాయానికి గురైతే భయపడకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరారు.

## ఉద్యమకారుల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది - మాజీ ఎంపీ నామలిశ్రీ

**వైరా ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పలు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ**



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి )జనవరి22:** తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం నాడు వైరా, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించిన ఆయన పలు కుటుంబాలను పరామర్శించారు. అందులో భాగంగా ముందుగా కారేపల్లి మండల వాస్తవ్యులు, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, జడల వెంకటేశ్వర్లు మృతి చెందిన విషయం తెలిసిందే, ఈ సందర్భంగా వారి నివాసానికి వెళ్లి వారి సతీమణి మాజీ ఎంపీటీసీ జడల వసంత, కుమారుడు జడల కళ్యాణ్ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు, అధైర్యపడొద్దు అండగా ఉంటామన్నారు. ఆయనతో తనకు ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ వారు మన మధ్య లేకపోవటం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని మాజీ ఎంపీ నామ పేర్కొన్నారు. అనంతరం కారేపల్లి మండలం గాదపాడు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచెపల్లి కృష్ణారెడ్డి బుధవారం నాడు మరణించిన విషయం తెలుసుకుని ఆ గ్రామానికి వెళ్లి వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు అలానే రఘునాథపాలెం మండలం, చింతగుర్తి గ్రామంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్, దిశా కమిటి మాజీ సభ్యులు మెంటెం రామారావు మాతృమూర్తి శకుంతల దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం అక్కడ నుండి ఖమ్మం చేరుకొని వీడియోస్ కాలనీ నందు ఇటీవల మరణించిన మోతుకూరి పుల్లయ్య నివాసానికి వెళ్లి వారి కుమారుడు గోపాలరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీ నామ వెంట రఘునాథపాలెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్, కార్పొరేటర్ జ్యోతిరెడ్డి, నాయకులు తాతా వెంకటేశ్వర్లు, కొంటెముక్కల వెంకటేశ్వర్లు, పిన్ని కోటేశ్వరరావు, కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, గొడ్డేటి మాధవరావు, ముత్యాల సత్యనారాయణ, వున్నం వీరేందర్, రమేష్, రావూరి శ్రీను, బత్తుల శ్రీను, డి రవీందర్, మోతుకూరి పాపారావు, సిరిపురపు సంపత్, కనకమేడల గోపాల కృష్ణమూర్తి, వెంగళం శ్రీను, వాకదాని కోటేశ్వరరావు, అన్వేష్, కనగళ్ళ శ్రీకాంత్, రామకృష్ణ, సునావత్ రవి, లక్ పతి, రేగళ్ల కృష్ణప్రసాద్ లతో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# మధ్యాహ్న భోజనం పరిశీలన

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలను, ఎంపీడీఓ మునయ్యతో కలిసి సర్పంచ్ వీరమళ్ళ శిరీష లోకేష్ గౌడ్, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని. పాఠశాలకు ఏమైనా అవసరం ఉంటే తనను సంప్రదించాలని, ఉపాధ్యాయులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేష్, ఎంఈఓ బిట్టు శ్రీనివాస్, ప్రధాన ఉపాధ్యాయుడు రూప్ సింగ్, వ్యవసాయ సహాయ సంచాలకులు వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శి యూసఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమానికి హాజరైన

**సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 22(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జనగాం అంజయ్య - లక్ష్మమ్మ దంపతుల కుమారుడు జనగాం సతీష్ స్వామి- మహేశ్వరి దంపతులు వారి నివాసంలో జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమం శ్రీశ్రీశ్రీ శంకరనంద స్వామీజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మహా పడిపూజ కార్యక్రమానికి సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునిగంటి రాజు గౌడ్, మారగొని శంకర్ గౌడ్, సాదక్ ఖురేసీ శివ స్వాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్...

**దేవరకొండ టౌన్ జనవరి 22 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రజా ప్రతినిధులతో కలిసి ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆసుపత్రిలోని అన్ని వార్డుల్లో తిరుగుతూ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి,వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా డాక్టర్లు, సిబ్బంది చూసుకోవాలన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలను అందించాలని డాక్టర్లకు సూచించారు. ఆసుపత్రిలో ఎప్పటికప్పుడు రోగులను పరిశీలిస్తూ ఉండాలని, అలసత్వం వహించకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది హాజరు పట్టీని పరిశీలించి,వైద్యులు సమయపాలన పాటించాలని తెలిపారు. అనంతరం రోగులకు అందించే ఆహార నాణ్యతను పరిశీలించి,స్వయంగా భోజనం చేయడం జరిగింది. వారితో పాటు ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నేతాజీ జయంతిని పురస్కరించుకుని జిపఉపాలో వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం),జనవరి 22:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో జనవరి 23 శుక్రవారం నాడు నేతాజీ జయంతి సందర్భంగా గురువారం రోజున ఆత్మకూరు(ఎం)గ్రామంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీ(స్వాతంత్ర పోరాటంలో నేతాజీ పాత్ర)మరియు చిత్రలేఖనం పోటీలను పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్ష కార్యదర్శులు దొంతర బోయిన మురళీకృష్ణ, యాస మహేందర్ రెడ్డి,సభ్యులు బూడిద శేఖర్,సూరారం శ్రీకాంత్, యాస సుభాష్ రెడ్డి,గడ్డం సతీష్ గౌడ్,కందడి మధు రెడ్డి,సూర్య, దీగోజు భరత్ మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. వ్యాసరచన,చిత్రలేఖనం పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం రోజున నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం రోజున నేతాజీ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న



విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరుగుతుందని నేతాజీ యువజన మండలి అధ్యక్షకార్యదర్శులు దొంతరబోయిన మురళీ కృష్ణ, యాస మహేందర్ రెడ్డి పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచు, ఉప సర్పంచు, వార్డు మెంబర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నేతాజీ యువజన మండలి మాజీ అధ్యక్షకార్యదర్శులు, సభ్యులు, గ్రామ పెద్దలు, అఖిలపక్షం నాయకులు, మహిళా మణులు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామనీ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లు నర్సరీలు పాఠశాలలను తనిఖీ చేసిన ఎంపిడిఓ



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం),జనవరి 22:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజున మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జర్పుల రాములు నాయక్ తుక్కాపురం, ఖప్రాయపల్లి, తుర్కల రేపాక గ్రామ పంచాయతీల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను, ఉపాధి హామీ నర్సరీలను, పాఠశాలలను తనిఖీ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం గురించి లబ్ధిదారులతో మాట్లాడి వారికి పలు సూచనలు చేశారు. పాఠశాలల్లో విద్యార్థులతో మధ్యాహ్నం భోజనం గురించి అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధి హామీ నర్సరీలను పరిశీలించి పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ క్షేత్ర(ఎఫ్ఏ) సహాయకులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని ఆయన మాట్లాడుతూ అన్నారు. ఆయాగ్రామాల రిజిష్టర్లను పరిశీలించారు. వీరివెంటా ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు కె శ్రీనివాస చారి, కె సహేష్, ఎస్కే అనిషా బేగం, ఏఫ్ఏలు పి.సతీష్ గౌడ్,డి. నర్మదా,జె.మల్లేష్ నేత, వనసేవకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## రోడ్డుపై చెత్త కుప్పలు

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం), జనవరి 22:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం నుండి తిమ్మాపురం గ్రామానికి వెళ్లే రహదారి ప్రక్కన వ్యర్థాలను వేయడం వల్ల పేరుకుపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారస్తులు, స్థానికులు ఇష్టానుసారంగా చెత్త వేయడంతో ఆ ప్రాంతంలో కుక్కలు, కోతులు,



పందులులకు నిలయంగా మారింది. ఇవి ఈ రహదారి గుండా వెళ్లే వాహనదారులు, పాదచారులపై దాడులు చేస్తుండటంతో ప్రజలు ప్రాణభయంతో వణుకుతూ ప్రయాణిస్తున్నమని అంటున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి తక్షణమే చెత్తను తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## దేవరకొండ నూతన ముఫ్తి గా సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి ఎంపిక



**దేవరకొండ టౌన్ జనవరి 22 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ నియోజకవర్గ ముస్లిం మత పెద్ద గా, నూతన ముఫ్తి గా ఖాతీబ్ – ఏ – ఈదెన్ గా,ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి నీ దేవరకొండ ఈద్గా కమిటీ ఎంపిక చేసింది. ఈ నెల 18 న స్థానిక మక్కా మస్జీద్ లో జరిగిన ఈద్గా కమిటీ సమావేశంలో ప్రజల అభిష్టం మేరకు ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి పేరును ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దీన్ ప్రతిపాదించారు. దింతో కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం పలికారు. ప్రజల అభిష్టం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని వారు తెలిపారు స్వర్గస్తులైన దేవరకొండ ముఫ్తి హాజ్రత్ మహ్మద్ జావీద్ హుస్సేన్ ఖాస్మి రహ్మతుల్లా అలైహి యొక్క పూర్తి బాధ్యతలు, సేవలు ఇక నుండి ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి నిర్వహిస్తారని పేర్కొన్నారు. రంజాన్, బక్రీద్ వేళా ఈద్గా లో జరిగే ప్రత్యేక ప్రార్థనలకు నూతన ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి సారథ్యం వహిస్తారన్నారనీ తెలిపారు. అనంతరం ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖాస్మి నీ ఈద్గా కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు పూలమాలతో శాలువాలతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రహత్ అలీ, గౌరవ అధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, జావీద్ అలీ, జనరల్ సెక్రటరీ యండి ఇలియాస్ పటేల్, ఉపాధ్యక్షులు జాఫర్ ఖాన్, యండి షబ్బీర్, సెక్రటరీ ఇలియాస్ బాబా, జాయింట్ సెక్రటరీలు ఖైసర్, అఫ్రోజ్, సహాయ కార్యదర్శులు ముజీబ్, సయ్యద్ అజీజ్, సభ్యులు ఖుద్రతుల్లాహ్, సయ్యద్ దస్తగిర్, యండి సలీమ్, హమీద్, షకీల్, ఖాజ, షఫి, మంజూర్, అడ్వైజరీ కమిటీ సభ్యులు ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు శ్యామల సాలమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించిన సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం),జనవరి 22:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన శ్యామల సాలమ్మ (70)బుధవారం రోజున గుండెపోటుతో మృతి చెందారు. గురువారం రోజు మృతురాలి పార్థవదేహానికి గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ పూల మాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, 9వ వార్డ్ మెంబర్ తవిటి శైలజ రాజు,6వ వార్డు మెంబర్ లోడి సోములు, సీనియర్ నాయకులు లోడి శ్రీను, మాజీ వార్డు మెంబర్ వరికుప్పల శేఖర్,లోడి కనకయ్య, పెంటయ్య, కోరే కనకయ్య,పరుశురాం,బీసు శ్రీహరి, నరహరి, బొడిగె రవి, విష్ణు,తవిటి రాజు, కొండపల్లి సాంబ ,ఏనుగు అరుణ్ రెడ్డి,లోడి అంజయ్య,బసవాడ కొమురయ్య, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ పోలీస్ కమిషనర్ను కలిసిన బి. వెంకటేశ్వర్లు

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం),జనవరి 22:** తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర సంక్షేమ సమితి మీడియా సెల్ అధ్యక్షుడు బోడ్డుపల్లి వెంకటేశ్వర్లు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం. రమేశ్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్కు పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేసిన బోడ్డుపల్లి వెంకటేశ్వర్లు, ప్రస్తుతం సీనియర్ రిపోర్టర్గా, జోన్ ఇంచార్జిగా వార్తా రంగంలో సేవలందిస్తున్నారు. ప్రజాస్వామ్య విలువలు, చట్టపాలన, ప్రజల భద్రత అంశాలపై ఇరువురి మధ్య సానుకూల చర్చ జరిగింది. సైబరాబాద్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా బోడ్డుపల్లి వెంకటేశ్వర్లు ప్రశంసించారు. ప్రజలుపోలీసుల మధ్య సమన్వయం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగిందని తెలిపారు.

